
www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 34 | శుక్రవారం | 06 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు




3

## 48 గంటల్లో 21 సార్లు కంపించిన భూమి.

– ప్రమాదం పొంచి ఉందా..?



తొలిఅడుగు, పొరుగుదేశం పాకిస్థాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. ఆ దేశంలో అతిపెద్ద నగరమైన కరాచీలో 48 గంటల్లో ఏకంగా 20కిపైగా భూ ప్రకంపనలు 2

## యుద్ధవిమానాల తయారీలో కీలకంగా హైదరాబాద్





తొలిఅడుగు, హైదరాబాద్ : దేశ రక్షణలో అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించే యుద్ధ విమానాల తయారీలో హైదరాబాద్ కీలక హబ్‌గా మారుతోంది. ఒక్క యుద్ధ విమానాలే కాదు.. డ్రోన్ల నుంచి క్షిపణులు, ఉపగ్రహాల దాకా తయారుచేసే 20కి పైగా ఏరోస్పేస్ కంపెనీలు మన రాజధాని నగరంలో ఉన్నాయి!! తాజాగా రాఫెల్ యుద్ధవిమానాల ఫ్యూస్‌లాజ్ (విమానం ప్రధాన/మధ్య భాగం) తయారీకి సంబంధించి దసో ఏవియేషన్‌తో ఒప్పందం కుదుర్చుకున్న టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్.. ఆ తయా రీ యూనిట్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుండడంతో భాగ్యనగర కీర్తికిరీటంలో మరో కలికితురాయి చేరినట్టయింది. రక్షణ రంగంలో స్వావలంబన (ఆత్మనిర్భర్ భారత్) దిశగా ఇప్పటికే హైదరాబాద్‌కు చెందిన వెమ్ టెక్నాలజీస్ సంస్థ.. 'తేజస్ ఎంకే1ఏ' యుద్ధవిమానాల సెంట్రల్ ఫ్యూస్‌లాజ్‌ను ఇక్కడ అసెంబుల్ చేసి 2లో..

## లగేజ్ బ్యాగులో మహిళ డెడ్‌బాడీ



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ పోలీసులు 24 గంటల వ్యవధిలో ఓ మర్డర్ కేసును పరిష్కరించారు. హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల సంచలనం సృష్టించిన ట్రావెల్ బ్యాగ్‌లో మృతదేహం కేసును పోలీసులు ఛేదించారు. బాచుపల్లిలోని నిర్మానుష్య ప్రాంతంలో అనుమానాస్పదింగా పడి ఉన్న ట్రావెల్ బ్యాగ్ నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు వచ్చి బ్యాగు ఓపెన్ చేసి చూడగా.. లోపల ఒక యువతి మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు, కేసును 24 గంటల్లో సాల్వ్ చేయడంతో ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. దర్యాప్తులో 2లో..

## టూ వీలర్స్, కార్లు, మొబైల్ ఫోన్ల అమ్మకాలు తగ్గాయి: రాహుల్ గాంధీ



తొలిఅడుగు, న్యూఢిల్లీ: దేశంలో టూ వీలర్లు, కార్లు, మొబైల్ ఫోన్ల అమ్మకాలు తగ్గినట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం కొంత మంది పెట్టుబడిదారులకు మాత్రమే పనిచేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. 2

## వికలాంగులకు పెద్దన్న సీఎం రేవంత్ రెడ్డి






తొలిఅడుగు, హైదరాబాద్ ప్రతినిధి : బుధవారం వికలాంగులకి వికలాంగుల కార్పొరేషన్ ద్వారా ఉచితంగా అందించే సహాయ ఉపకరణాలుకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలు ను ప్రకటిస్తూ జీవో నెంబర్. 89 జారీచేసింది. నేను కార్పొరేషన్ చైర్మన్ గా నియామకం అయినా తర్వాత మొదటి బోర్డ్ మీటింగ్ లో నేను అధికారులతో కలిసి చేసిన నూతన సంస్కరణలు బుధవారం అమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి,సీతక్క కి వీరయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ దేశం లో నే మొదటి సారిగా బెంచ్ మార్క్ వైకల్యం (40 శాతం) కే ఇక నుండీ ఎయిడ్స్ అప్లియెన్సెస్ (వికలాంగుల పరికరాలు) అందించే లా చట్టం చేయడం దేశ చరిత్రలో వికలాంగుల సంక్షేమ ము మైలు రాయి అన్నారు. వికలాంగుల హక్కుల చట్టం -2 016 లో ఈ అంశం ఉన్నప్పటికీ కేంద్ర 2లో..

## మద్యం అమ్మితే రూ.లక్ష జరిమానా



తొలిఅడుగు, డెస్క్ : యువత భవిష్యత్తును, కుటుంబాలను నాశనం చేస్తోన్న మద్యం మహమ్మారికి వ్యతిరేకంగా ఒక్కతాటిపైకి వచ్చారు. తమ గ్రామంలో మద్యం అనేదే లేకుండా చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఊళ్లో అడ్డగోలుగా వెలసిన బెల్టు షాపులను మూసేయించడంతోపాటు ఎవరైనా గుట్టుగా మద్యం విక్రయిస్తే రూ.లక్ష జరిమానా విధించాలని నిర్ణయిస్తూ తీర్మానం చేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధి కిషన్ తండా గ్రామ పంచాయతీలో పెద్దలంతా కలిసి గురువారం ఈ మేరకు 2లో..

## ఉగ్రవాదుల కోసం వేట..




– జమ్ము ప్రాంతంలోని 32 ప్రాంతాల్లో ఎన్ఐఏ అధికారుల సోదాలు

తొలిఅడుగు, ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. దాడికి పాల్పడిన ఉగ్రమూకల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం జమ్ము అంతటా ఎన్ఐఏ అధికారులు విస్తృతంగా సోదాలు చేపడుతున్నారు. పుల్వామా, కుల్గాం, షోపియన్, బారాముల్లా, 2

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. మావోయిస్టు మృతి



తొలిఅడుగు, రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో మళ్లీ తుపాకులు గర్జించాయి. బుల్లెట్ల వర్షం కురిసింది. మావోయిస్టు కీలక నేత హిడ్మా లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. నేషనల్ పార్కు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరు వర్గాల మధ్య భీకరమైన కాల్పులు జరిగాయి. ఈ 2

# మంత్రి కొండా సురేఖకు అస్వస్థత

- ☐ సెక్రటేరియట్‌లోని కేబినెట్ హాల్ దగ్గర కళ్ళు తిరిగి పడిపోయిన మంత్రి కొండా సురేఖ
- ☐ కాసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత కోలుకున్న కొండా సురేఖ
- ☐ ఆమె ఆరోగ్యపరిస్థితిపై సీఎం, మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు



**తెలంగాణ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు. ఏమి తినకపోవడంతోనే మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగి పడిపోయారు.**

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. సెక్రటేరియట్‌లోని కేబినెట్ హాల్ దగ్గర మంత్రి కొండా సురేఖ కళ్ళు తిరిగి పడిపోయారు. వెంటనే అప్రమత్తమైన ఆమె సిబ్బంది వైద్యులకు సమాచారం ఇచ్చారు. పరీక్షల అనంతరం ఆమె మంత్రి సురేఖ ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు. లోబీపీ కారణంగా కళ్లు తిరిగి ఉంటాయని వైద్యులు చెప్పారు. ఇంజెక్షన్ ఇచ్చిన డాక్టర్లు, విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశానికి మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. అంతకు ముందు పీసీబీ కార్యాలయంలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే వేడుకల్లో మంత్రి సురేఖ పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకొని భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత.. మన అందరిపై ఉందని అన్నారు. యావత్ ప్రపంచానికే సవాలుగా మారిన ప్లాస్టిక్ మహమ్మారి నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం ఆమె అభిప్రాయపడ్డారు. మనం అందరం కలిసి మన పర్యావరణాన్ని రక్షించుకోవాలి..సంరక్షించు కోవాలనే బాధ్యతను ఈ వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఇదొక విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి గూగులోత్, పిసిబీ బోర్డు మెంబర్లు సత్యనారాయణ రెడ్డి, విజయ లక్ష్మీ, జయదేవ్, పీసీబీ ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 48 గంటల్లో 21 సార్లు కంపించిన భూమి.

మొదటిపేజీ తరువాయి నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. ఆదివారం రాత్రి నుంచి 48 గంటల్లో దాదాపు 21సార్లు భూమి కంపించింది. ఈ ప్రకంపనల తీవ్రత రిక్టరు స్కేలుపై 2.1 నుంచి 3.6 మధ్య ఉన్నాయి. ఆదివారం రాత్రి 3.6 తీవ్రతతో సంభవించిన భూకంపం అత్యంత శక్తివంతమైందిగా అక్కడి అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనల ధాటికి మాలిర్ జిల్లా జైలు గోడ పాక్షికంగా కూలిపోయింది. దీంతో దాదాపు 216 మంది ఖైదీలు పరారయ్యారు. ఇలా కొన్ని గంటల వ్యవధిలోనే వరుసగా స్వల్ప స్థాయిలో భూమి కంపిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇది దేనికి సంకేతమో అంటూ ఆందోళన చెందుతున్నారు. రాబోయే రోజుల్లో ప్రమాదకరమైన భూకంపం వచ్చే అవకాశం ఉందేమోనని భయపడుతున్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదంటూ అక్కడి అధికారులు సూచిస్తున్నారు. అయితే, కొన్ని స్వతంత్ర సంస్థలు మాత్రం ప్రమాదం పొంచి ఉందంటూ హెచ్చరిస్తున్నాయి. మరోవైపు 48 గంటల్లోనే దాదాపు 21 సార్లు భూమి కంపించినప్పటికీ యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే, భారతదేశానికి చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ మాత్రం ఆదివారం నుంచి కరాచీ ప్రాంతంలో ఎలాంటి భూకంప కార్యకలాపాలు నమోదు చేయలేదు. దీంతో పాక్ వ్యవస్థలపై

# టూ వీలర్స్, కార్లు, మొబైల్ ఫోన్ల అమ్మకాలు తగ్గాయి: రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి కానీ తన పోస్టులో ప్రధాని మోదీ గురించి ఆయన ప్రస్తావన చేయలేదు. గణాంకాలు వాస్తవం చెబుతాయని హిందీ భాష పోస్టులో ఆయన రాశారు. గత ఏడాది ద్విచక్ర వాహనాల అమ్మకాలు 17 శాతం, కార్ల అమ్మకాలు 8.6 శాతం, మొబైల్ మార్కెట్ 7 శాతం పడిపోయినట్లు రాహుల్ తెలిపారు. మరో వైపు ఖర్చులు, రుణాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఇంటి అద్దె, ద్రవ్యోల్బణం, విద్యా ఖర్చులు.. అన్నీ భారం అవుతున్నట్లు ఆరోపించారు. ఇవి కేవలం గణాంకాలు కాదు అని, ఇవి వాస్తవాలు అని తెలిపారు. ఈ ఆర్థిక వత్తిడిలో సాధారణ పౌరుడు ఇబ్బందిపడుతున్నట్లు రాహుల్ తన పోస్టులో రాశారు.

# ఉగ్రవాదుల కోసం వేట..




మొదటిపేజీ తరువాయి కుల్గాం, షోపియన్, బారాముల్లా, కుప్వారా జిల్లాల్లోని 32 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పహల్గాం ఉగ్రదాడి మూలాలను కనిపెట్టడంపై ఫోకస్ పెట్టిన అధికారులు.. స్లీపర్ సెల్స్‌ను గుర్తించడమే లక్ష్యంగా దాడులు చేపడుతున్నారు. కాగా, ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పహల్గాంలోని మినిస్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. సమీపంలోని అడవిలో నుంచి వచ్చిన ఉగ్రమూక బైసరాన్ వ్యాలీలోని పచ్చిక బైళ్లపై సేద తీరుతున్న పర్యాటకులపై దాడి చేసింది. వారి కుటుంబ సభ్యుల ముందే విచక్షణా రహితంగా కాల్చి చంపింది. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. మావోయిస్టు మృతి



మొదటిపేజీ తరువాయి

కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టుల కోసం బలగాలు కూంబింగ్ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# వికలాంగులకు పెద్దన్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి ప్రభుత్వం కానీ ఇటు గత 9 ఏండ్ల లో కెసిఆర్ ప్రభుత్వం కానీ ఈ దిశగా అడుగులు వేయలేదు అన్నారు.కేంద్రానికి అనుబంధ వ్యవస్థ అయినా అలింకో సంస్థ కూడా 80 శాతం కి లోపు ఉంటే ఏ సహాయ ఉపకరణం వికలాంగుల కి ఇవ్వడం లేదు అన్నారు, అటు బిజెపి పాలిత రాష్ట్రాల్లో కానీ ఇంకే ఇతర రాష్ట్రాల్లో కానీ ఈ అంశం పట్టించుకోలేదు అని ఇప్పటికైనా కేంద్రం తో పాటు మిగిలిన అన్ని రాష్ట్రాలు తెలంగాణ నీ ఆదర్శంగా తీసుకొని వెంటనే అమలు చేస్తూ జీవోలు ఇవ్వాలని ముత్తినేని వీరయ్య వర్మ డిమాండ్ చేశారు.

# లగేజ్ బ్యాగులో మహిళ డెడ్‌బాడీ



మొదటిపేజీ తరువాయి మృతురాలు నేపాల్‌కు చెందిన యువతిగా గుర్తించారు. ఈ కేసులో నిందితుడు కూడా నేపాల్‌కు చెందిన విజయ్‌గా పోలీసులు నిర్ధారించారు. మే 23న వ్యక్తిగత విభేదాల కారణంగా విజయ్ యువతిని రూమ్‌లో హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. హత్య అనంతరం యువతి మృతదేహాన్ని ట్రావెల్ బ్యాగ్‌లో పెట్టి బాచుపల్లి ప్రాంతంలో పడేశాడు. కేసు ఛేదనలో సీసీటీవీ ఫుటేజ్ కీలకంగా ఉపయోగపడింది. అంతేకాకుండా.. గత 10 రోజులుగా ట్రావెల్ బ్యాగ్ కొన్న వారి వివరాలు సేకరించి.. సీసీ విజువల్స్ ద్వారా నిందితుడ్ని ట్రాక్ చేశారు. నిందితుడు కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలోని ఓ షాపులో నుంచి బ్యాగ్ కొన్నట్లు గుర్తించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా విజయ్‌ను గుర్తించి.. అతని కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచారు. చివరికి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. విచారణలో అతను హత్య ఒప్పుకున్నట్లు తెలిపారు. ఇద్దరూ సహజీవనం చేశారని యువతి గర్భం దాల్చడంతో గొడవ మొదలైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే యువతిని విజయ్ చంపేసినట్టు తెలుస్తోంది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో విజయ్‌కి ఎవరెవరు సహకరించారు? ఏయే రూపంలో హెల్ప్ చేశారనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు.

# మద్యం అమ్మితే రూ.లక్ష జరిమానా

మొదటిపేజీ తరువాయి ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామంలో గుట్టుగా మద్యం విక్రయించిన వారికి జరిమానాలు విధించడంతోపాటు వారిని పోలీసులకు అప్పగించాలని తీర్మానించారు. అంతేనా.. తాము చేసిన తీర్మానాన్ని వివరిస్తూ గ్రామ పెద్దలంతా కలిసి రామాయంపేట ఎస్సైకు ఓ లేఖ కూడా రాశారు. ఇందుకోసం ఊళ్లో అడ్డగోలుగా వెలసిన బెల్టు షాపులను మూసేయించడంతోపాటు ఎవరైనా గుట్టుగా మద్యం విక్రయిస్తే రూ.లక్ష జరిమానా విధించాలని నిర్ణయిస్తూ తీర్మానం చేశారు.

# యుద్ధవిమానాల తయారీలో కీలకంగా హైదరాబాద్



మొదటిపేజీ తరువాయి వి ా ం ద ు స్థా న్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)కు అందజేసిన సంగతి తెలిసిందే. దేశీ పరిజ్ఞానంతో రూపొందిస్తున్న ఐదో తరం స్టెల్త్ యుద్ధవిమా నం ఆమ్కా (అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్) అభివృద్ధిలో సైతం వెమ్ టెక్నాలజీస్ కీలకపాత్ర పోషిస్తోంది. ఆ విమానం 'ఎండ్–టు–ఎండ్ మాడ్యూల్స్' తయారీలో, ఎయిర్‌క్రాఫ్ట్ అసెంబ్లింగ్‌లో పాలుపంచుకుంటోంది.


యుద్ధవిమానాల ఫ్యూస్‌లాజ్‌ల తయారీ మాత్రమే కాక.. ఫైటర్ జెట్లకు అవసరమైన జనరేటర్లు, రక్షణ శాఖ హెలికాప్టర్లు, యుద్ధవిమానాల్లోని ఆన్–బోర్డ్ సిస్టమ్స్ తయారీలోనూ వెమ్ టెక్నాలజీస్ కీలకపాత్ర పోషిస్తోంది. ఇక.. హైదరాబాద్‌లోని 'టాటా, లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్ లిమిటెడ్ (టీఎల్ఎంఏఎల్)'లో ఎఫ్21 ఫైటర్ జెట్ వింగ్స్ తయారీకి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు 2023 మేలో ఒప్పం దం కుదుర్చుకున్నాయి. ఇదే టీఎల్ఎంఏఎల్.. సీ–130జే రవాణా విమానాల ఎంపెన్నేజ్ అ సెంబ్లీసను (విమానంలో తోకభాగంలో ఉండే రడ్డర్, ఎలివేటర్స్, వర్టికల్, హారిజాంటల్ స్టెబిలైజర్లు– ఇవన్నీ కలిసి చుక్కానిలా పనిచేస్తా యి) ప్రపంచం మొత్తానికీ సరఫరా చేస్తోంది. హైదరాబాద్‌లోని టీఎల్ఎంఏఎల్‌లో ఇప్పటిదాకా 220కిపైగా ఎంపెన్నేజ్ అసెంబ్లీ యూని ట్లు తయారయ్యాయి. ఇక.. ప్రపంచంలోనే అతిపెద్ద ఏరోస్పేస్ కంపెనీ, అమెరికాకు చెందిన బోయింగ్‌తో కలిసి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'టాటా బోయింగ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (టీబీఏఎల్)'.. ఏహెచ్–64 అపాచీఅటాక్ హె లికాప్టర్ల ఫ్యూస్‌లాజ్‌ను తయారుచేస్తోంది. టీ బీఏఎల్ ఇప్పటికే 300కు పైగాఅపాచీ హెలికాప్టర్ల ఫ్యూస్‌లాజ్‌ను సరఫరా చేయడం విశేషం.

# వివాదంలో ఉన్న భూమిని దున్నకుంట ఆపాలని,చెనరావుపేట ఎస్సై కి వినతి పత్రం అందించిన రైతు కూస సుదర్శన్.



తొలిఅడుగు, ప్రతినిధి: చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామానికి చెందిన రైతు కూస సుదర్శన్ కు సంబంధించిన వ్యవసాయ భూమి విషయంలో అమీనాబాద్ శివారు ఖాదర్ పేట గ్రామంలో చెన్నారావుపేట మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న 792/1/2 సర్వే నెంబర్ గల ఒక ఎకరం ప్రభుత్వ పోరంబోకు లావుని పట్టా భూమి దానికి సంబంధించిన వారసులు ఎవరు అసలు హక్కుదారులు ఎవరు అని కూస సుదర్శన్ రెవెన్యూ అధికారులను బాధ్యతగల పోలీస్ శాఖ ను ప్రశ్నించారు. ఒక రైతు భూమి సమస్యపై కంప్లైంట్ ఇస్తే పట్టించుకోరా,గత 15 సంవత్సరాల నుండి మా భూమి విషయంపై పట్టా కోసం పోరాడుతుంటే,అధికారులు ఇంత అలసత్వం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాదా బైనామ ధరణి తీసుకొచ్చి అక్రమార్కులు తప్పుడు కాగితాలు సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టించి తప్పుడు సాక్షాలతో గ్రామానికి చెందిన సదర్ వ్యక్తి అప్పటి రెవెన్యూ అధికారులు అధికారాన్ని దుర్వినియోగ పరిచి నాకు తెలియకుండా ఏ సంవత్సరంలో ఏ అధికారి ఏ ఆధారాలతో అక్రమ పట్టా చేసినారు. అప్పటి స్థానిక పోలీసు అధికారులను అడ్డం పెట్టుకొని నా భూమి వద్దకు పోలీసులను మరియు గ్రామంలో ఉన్న కొంతమంది బ్రోకర్ పెద్ద మనుషులను తీసుకువచ్చి బ్లాక్మెయిల్ కుట్రలు చేసి నా భూమిని దున్నకుంట భయభ్రాంతులకు గురి చేసి అప్పటి పోలీసులు కారణాలు చెప్పకుండా మోసం చేసినారు.గ్రామంలో సదర్ వ్యక్తి కావాలని నన్ను ఆర్థికంగా నష్టపరుస్తూ నాపై తప్పుడు ప్రచారం చేస్తూ పరువునష్టం పదజాలంతో పబ్లిక్ లో నా వ్యక్తిగత జీవితాన్ని నాశనం చేస్తున్నాడు.అక్రమ సాగు చేస్తూ సైతం రైతుబంధు లబ్ధి పొందుతున్నారు. అక్రమార్కుడు నన్ను అవహేళన చేస్తూ,పూటకో రాజకీయ పార్టీ మారుస్తూ అధికారం ఉన్న పార్టీలోకి వెళుతూ భూములను కబ్జా చేసి పక్కన ఉన్న గెట్లను మాయం చేసినారు. తప్పుడు కేసులు నాపై బనాయించి గ్రామంలో దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు సదరు వ్యక్తిపై తగు చర్యలు తీసుకొని ధరణి పట్టా రద్దుచేసి, భూ భారతి చట్టంలో నాకు న్యాయం చేసి లాక్కున్న భూమిని తిరిగి ఇప్పించాలని కోరారు.

# గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 05 : తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి తెలంగాణ బోర్డ్ వారు- గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డును ను ఎంపిక చేయడం జరిగినది. అదేవిధముగా పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పనితీరులో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి మరియు కమిషనర్ గోల్కొండ నర్సయ్య గారికి అత్యుత్తమ ప్రతిభకు గుర్తింపుగా అవార్డ్ ను టీజీపీసీబీ ఆడిటోరియం, సనత్‌నగర్ లో తెలంగాణ పర్యావరణం మరియు అడవుల శాఖ మంత్రి కొండసూరేఖ చేతుల మీదుగా తీసుకోవడం జరిగినది.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్మెంట్ చైర్మన్ గా అబ్దుల్ షంషీర్





తొలిఅడుగు,: ప్రకాశం జిల్లా, జూన్ 05 : ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్మెంట్ చైర్మన్ గా మార్కాపురం పట్టణ నివాసి జనాబ్ అబ్దుల్ షంషీర్ సౌదాగర్ ని నియమిస్తూ అంగీకార పత్రాన్ని ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా అందించారు. ఈ సందర్భంగా అబ్దుల్ షంషీర్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలను అప్పగించినందుకు మల్లికార్జున్ ఖర్గే కి రాహుల్ గాంధీకి, ఇమ్రాన్ ప్రతాప్ కి మరియు ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ కి మైనార్టీ స్టేట్ ప్రెసిడెంట్ దాదాగాంధీ కి,ప్రకాశం జిల్లా డిసిసి షేక్ సైదాకి మరియు జాతీయ కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రెహానా బేగంకి పార్టీ నాయకులకు కాంగ్రెస్ పెద్దల అందరికీ ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. నాకు ఈ బాధ్యతను అప్పగించినందుకు విధేయుడునై ఉండి పార్టీ కి పూర్వ వైభవం తెచ్చేందుకు నా శాయశుక్తుల కృషి చేస్తానాని హామీ ఇచ్చారు.

# ఆగిన స్విఫ్ట్ కార్ల ఉత్పత్తి

టోక్యో, తొలిఅడుగు,: సుజుకీ మోటర్ జపాన్‌లో తమ ప్రతిష్ఠాత్మక మాడల్ స్విఫ్ట్ కార్ల ఉత్పత్తిని ఆపేసింది. అరుదైన ఖనిజాల ఎగుమతిపై చైనా ఆంక్షల నేపథ్యంలోనే సుజుకీ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది. దీంతో చైనా చర్యలతో ప్రభావితమైన తొలి జపాన్ ఆటో రంగ సంస్థగా సుజుకీ నిలిచింది. కొన్ని విడిభాగాల కొరతతో గత నెల మే 26 నుంచి స్విఫ్ట్ స్పోర్ట్ వెర్షన్ మినహా మిగతా అన్ని రకాల స్విఫ్ట్ కార్ల ఉత్పత్తిని సుజుకీ మోటర్ నిలిపేసింది. ఉత్పత్తిని తిరిగి ప్రారంభించే పనిలోపడ్డ సుజుకీ.. ఈ నెల 13 నుంచి పాక్షికంగా, 16 నుంచి పూర్తిస్థాయిలో మొదలవుతుందన్న ఆశాభావాన్ని ఓ ప్రకటనలో వ్యక్తం చేసింది. అయితే ఉత్పత్తిని ఆపేయడానికి గల కారణాలను మాత్రం ఈ సందర్భంగా సంస్థ తెలియపర్చలేదు.

### ట్రేడ్ వార్ ఎఫెక్ట్

అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో చైనా తమ దేశం నుంచి జరుగుతున్న అరుదైన ఖనిజాల ఎగుమతుల్ని నిషేధించింది. దీంతో ఆటో రంగ సంస్థలు, ఏరోస్పేస్ తయారీదారులు, సెమీకండక్టర్ ఉత్పాదక కంపెనీలు, మిలిటరీ కాంట్రాక్టర్లకు గట్టి దెబ్బ తగిలినైట్టెంది. సెమీకండక్టర్లు, మరికొన్ని ముఖ్యమైన విడిభాగాల తయారీలో ఉపయోగించే అరుదైన ఖనిజాల నిల్వలు చైనాలోనే ఎక్కువగా ఉన్నాయి. అమెరికాలో ఉన్నప్పటికీ అవి ఆ దేశ మిలిటరీ ఇతర కీలక రంగాల అవసరాలకే వినియోగిస్తున్నారు. దీంతో కార్పొరేట్ల ఒత్తిళ్ల నడుమ అమెరికాతో ఆయా దేశాలు సంప్రదింపులకు దిగుతున్నాయిప్పుడు.

# సిపిఐ జనగామ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా యునుస్ ఎన్నిక....

తొలిఅడుగు, జనగామ,జూన్ 05 : నర్మెట మండల కేంద్రంలో సిపిఐ జనగామ జిల్లా 4 వ మహాసభలు జూన్ 3,4 వ తేదీలలో నిర్వహించారు. జూన్ 4 మహాసభ ముగింపు రోజున జిల్లా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ కమిటీ లో స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన ఎండీ యునుస్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యునుస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా కౌన్సిల్ మెంబెర్ గా ఎన్నుకున్నందుకు జిల్లా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తన ఎన్నికకు సహకరించిన పార్టీ రాష్ట్ర సహాయకార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మరియు జిల్లా కార్యదర్శి సి హెచ్ రాజారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికతో తన పై బాధ్యత మరింత పెరిగిందని జిల్లాలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు..



# అమ్మవారి ఆశీస్సులతో అంతా మంచే జరగాలి

- జీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు ఆకాంక్ష
- సింగరేణి సివిల్ రైల్వేసైడింగ్ భవాని మాత విగ్రహ ప్రతిష్ట
- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు, కె సి హెచ్ పి, డి వై జి ఎం మదన్ నాయక్





తొలిఅడుగు, మణుగూరు, జూన్ 05 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో అమ్మవారి ఆశీస్సులతో అంతా మంచే జరగాలని జీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు ఏరియా కొండాపురం సి ఎస్ పి రైల్వే ట్రాక్ సమీపంలో సింగరేణి సివిల్ రైల్వే కాంటాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన భవాని మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అతిథులను ఆహ్వానితులను కాంట్రాక్ట్ కార్మికులు వారి కుటుంబ సభ్యులతో లాంచనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పని అయినా ప్రమాద రహితంగా జరగాలి అంటే మానవ కృషితో పాటు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు, ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికులు కుంట గురుమూర్తి,కురం వెంకట్ నారాయణ దంపతులు పీటలపై కూర్చున్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కొండాపురం సి ఎస్ పి.డి.జి.ఎం.వి మదన్ నాయక్, సివిల్ డి వై ఎస్ ఈ పాత్రుడు, సంక్షేమ అధికారి కిరణ్ అమ్మవారి విగ్రహ దాత కాంట్రాక్టర్ పి వెంకటేశ్వర్లు విశిష్ట అతిథులుగా పాల్గొనగా ఆలయ నిర్మాణ సహకారం ఎస్.ఆర్.సి ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ.ఆలయ నిర్మాణానికి విగ్రహ ప్రతిష్టకు అన్ని విధాలుగా సహకరించిన సివిల్ మరియు కె సి ఎస్ టి అధికారులకు,కాంట్రాక్టర్లకు సివిల్ సూపర్వైజర్లకు సింగరేణి సివిల్ రైల్వే కాంటాక్ట్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా అంగోత్ మంగీలాల్ వ్యవహరించగా కాంట్రాక్ట్ కార్మికులు వారి కుటుంబ సభ్యులు కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి సివిల్ రైల్వే గ్యారేజ్ కార్మికులు కే.రవికుమార్, ఎస్కె.రజబలి, ఎం.సాంబశివరావు, యు.శివరామకృష్ణ, టి.రామకృష్ణ, ఎం.వెంకటేశ్వర్లు, ఏ.వినయ్ కుమార్, ఎం.టైసన్, ఐ.గోపి, ఎం.రవికుమార్, కే.నాగరాజు, సంపత్ కుమార్, ఎం.గురు ప్రసాద్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ లో ప్రజాకవి జి.వై.గిరి రాసిన రాబోయే రోజుల్లో పాట విడుదల

తొలిఅడుగు, జనగామ, జూన్ 05 : జనగామ జూన్ 5 : ప్రజాకవి జి.వై.గిరి రచించిన రాబోయే రోజుల్లో అనే అభ్యుదయ గీతాన్ని ఈనెల 6న సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేస్తున్నట్లు గురువారం జనగామలో నిర్వాహకులు తెలిపారు. ఐద దశాబ్దాల క్రితం జి.వై.గిరి రాసిన పాటకు జనగామలోని జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో లో ప్రముఖ సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్ సంగీతాన్ని అందించారు. శుక్రవారం సాయంత్రం 5.30 నిమిషాలకు ఛానల్ యూట్యూబ్ లో విడుదల అవుతుంది. సిఇఓ, ప్రముఖ గాయకులు జి.కృష్ణ, గాయని గాయకులు మచ్చ రేష్మా, మారపాక దేవిక, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, రంగరాజు ప్రసాద్ తో కలిసి పాడారు. డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్ చేశారు. ఈ సందర్భంగా ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ సమకాలిక పరిస్థితులకు పాట అద్దంపడుతుందన్నారు. గతంలో ఛానల్ కార్యక్రమాలను వీక్షించి ఆదరించిన మాదిరిగానే ఈ పాటను ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.






## సీఐ ని సన్మానించిన బులియన్ మర్చంట్ అసోసియేషన్ బృందం




తొలి అడుగు, జమ్మికుంట, జూన్ 05 : జమ్మికుంట బులియన్ మార్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల టౌన్ పోలీస్ స్టేషన్ కు కొత్తగా బాధ్యతలు స్వీకరించినటువంటి సీఐ రామకృష్ణ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి బోకె అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు. అధ్యక్షులు ఆకారపు రమేష్. ఉపాధ్యక్షులు తేలుకుంట్ల తిరుపతి. విజయగిరి సురేష్. కాసుల శేష చారి. ప్రచార కార్యదర్శి యగ్గని శ్రీనివాస్ కోశాధికారి చెనుమల్ల సంజీవ్ కుమార్. ముఖ్య సలహాదారులు విజయగిరి ఈశ్వరయ్య. మరియు పల్లెర్ల రమేష్. గుగ్గిళ్ళ శివ. బచ్చు సతీష్. తేలుకుంట్ల పున్నమాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లిప్‌కార్ట్.. ఎన్‌బీఎఫ్‌సీ సేవలు



తొలి అడుగు, న్యూఢిల్లీ, : ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్..తాజాగా నాన్-బ్యాంకింగ్ సేవలు అందించడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి రిజర్వ్‌బ్యాంక్ లైసెన్స్‌ను మంజూరు చేసింది. దీంతో ఎన్‌బీఎఫ్‌సీ సేవలకు లైన్ క్లియర్ అయినట్టు అయింది. దీనిపై ఫ్లిప్‌కార్ట్ ప్రతిని స్పందించడానికి నిరాకరించారు. కస్టమర్‌కు నేరుగా రుణాలు అందించడానికి వీలు పడనున్నదని, అలాగే కస్టమర్ ఈఎంఐ లేదా ఇన్‌స్టాల్‌మెంట్ మోడ్‌లో చెల్లించుకోవచ్చును.

## రిపోర్టర్ కు సన్మానం



తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 04 : తొలి అడుగు దినపత్రిక ఇల్లంతకుంట మండలం వినయ్ తొలి అడుగు దినపత్రిక ఇల్లంతకుంట మండల్ రిపోర్టర్ జన్మదిన సందర్భంగా శ్రీరాములపల్లి మాజీ సర్పంచ్ మరియు జమ్మికుంట 4 వార్డు మాజీ కౌన్సిలర్ ఎలగందుల స్వరూప శ్రీహరి మరియు5 పిట్టల శ్వేత రమేష్ మరియు ఆటో రామారావు అల్లె రాజమొగిలి పచ్చని మొక్కలతో సత్కరించడం జరిగినది.

## స్మశాన వాటిక స్థలాన్ని కూడా వదలని కబ్జా దారులు !!

- స్మశానాన్ని కూడా వదిలి పెట్టని భూ భకాసురులు
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న జమ్మికుంట మునిసిపల్ కమీషనర్ మరియు తహసీల్దార్
- కబ్జాకు గురైన దరి కోసం సామజిక నాయకుడు నిరాహార దీక్ష చేసిన స్పందించని అధికారులు
- ప్రత్యేక కథనంతో ముందుకొచ్చిన తొలి అడుగు దిన పత్రిక
- మరి అధికారు చర్యలు తీసుకుంటారో లేదో ?



తొలిఅడుగు, జమ్మికుంట, జూన్ 05 : జమ్మికుంటలో రహదారుల కబ్జాలు కొన్ని రోజుల క్రితం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హుజురాబాద్ రోడ్డులో గల ఎం పి ఆర్ గార్డెన్ పక్కనుండి మోతుగూడెం ఊరిలోని స్మశాన వాటికకు రహదారి ఉన్నది అని ఒక సామాజిక కార్యకర్త నెల రోజుల క్రితం స్థానిక ఎమ్మార్వో ,మున్సిపల్ కమిషనర్ ,వివిధ విభాగాలకు కంప్లైంట్ చేయడం జరిగినది దీని విషయమై ఆ రహదారిని కబ్జా చేసి గోడ నిర్మించారని ఆ గోడను తొలగించి స్మశానానికి రహదారి పునర్ నిర్మించాలని జమ్మికుంట స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరాహార దీక్ష చేయడం జరిగినది కానీ దాని తర్వాత ఆ రహదారి విషయంలో ఎటువంటి పురోగతి లేదు స్థానిక ఎమ్మార్వో ,మున్సిపల్ ,కమిషనర్ మరియు హుజరాబాద్ ఆర్డిఓ గాని ఇప్పటివరకు ఆ రహదారి విషయమై ఎటువంటి వివరణ గాని నిజ నిర్ధారణ గాని చేయలేదు ఇది ఎంతటి సిగ్గుచేటు అంటే ఆఖరికి స్మశానాలకు వెళ్లే రహదారులను కూడా కబ్జా చేసి అడ్డుగోడలు నిర్మించుకొని లక్షల రూపాయలను దండుకున్నటువంటి వారికి వెన్నుదండగా ఉన్నటువంటి లోకల్ నాయకుడు కొందరు సహకరిస్తున్నారు ఇప్పటికైనా ఆ రహదారినీ పునర్నిర్మించలనీ అక్కడ జనం కోరుకుంటున్నారు.

## బుడిగజంగాల కాలనీ సందర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్..



- గతానికి భిన్నంగా కాలనీల అభివృద్ధి..
- ఏళ్ళుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న పనులకు ఒక్కొక్కటిగా మోక్షం..
- సమగ్ర ప్రణాళికతో పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 05 : హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అధికారులతో మాట్లాడి సమగ్ర ప్రణాళిక, కార్యాచరణ రూపొందిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని బుడిగ జంగాల కాలనీని ఆయన సందర్శించారు. కాలనీ సమస్యల పట్ల గతంలో కాలనీ వాసులు వినతులు ఇవ్వగా ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి చొరవ చూపిస్తున్న ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని కొన్ని ప్రాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నమని, రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మండల నాయకులు, హనుమాన్ దేవస్థాన చైర్మెన్, డైరెక్టర్లు, మహిళా నాయకురాల్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, సెల్, సేవాదళ్, నాయకులు పాల్గొన్నారు.

**ప్రమాదస్థలాన్ని పరిశీలించిన ప్రణవ్..**

వరంగల్-కరీంనగర్ రహదరిలోని తుమ్మనపల్లి బ్రిడ్జి వద్ద జరిగిన ప్రమాద పరిస్థితిని పరిశీలించారు ప్రణవ్. ప్రమాదానికి గల కారణాలను స్థానిక సీఐ కరుణాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ రహదారిపై తరుచుగా ప్రమాదాలు జరుగుతుండడం తో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల రాజు



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 05 : వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన పూరెల్ల శారద కుమార్ దంపతుల ఏకైక పుత్రిక శృతి ప్రశాంత్ ల వివాహ మహోత్సవం కార్యక్రమం జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలోని వెంకటేశ్వర గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరగగా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న దంపతులు కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులైన శృతి ప్రశాంత్ దంపతులను నిండు నూరేళ్లు చల్ల ఉండాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

హైందవ సామ్రాజ్య నిర్మాత శివాజీ

పుణ్యభూమి అయిన భారతావనిలో అనేకానేక దేశ భక్తులు తమ జీవితమే ధర్మంగా, ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యులైనారు. వారిలో నిత్య స్మరణీయుడు శివాజీ. శాలివాహన శకం 1596 ఆనంద నామ సంవత్సరం జ్యేష్ఠ శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్ పూర్వం మూడు ఘడియల ముహూర్తాన 1674 జూన్ 6న, చత్రపతి శివాజీ సింహాసనాన్ని అధిష్టించాడు. తద్వారా తొలి స్వరాజ్య సంస్థాపకుడైనాడు. అందుకే జ్యేష్ఠ శుక్ల త్రయోదశిని "హిందూ సామ్రాజ్య దినం"గా జరుపు కుంటారు. నేలకొరిగిన హిందూ ధ్వజాన్ని, మళ్లీ ఉత్తుంగ శిఖరాలలో ఎగురవేసి, మృతప్రాయమై ఉన్న హిందుత్వంలో అమృతాన్ని నింపి, ప్రాణప్రతిష్ట చేసిన మహనీయుడు శివాజీ. అతి సామాన్య బాల్యం, సాహసోపేత యవ్వనం, ప్రదర్శిత ధైర్యం, రాజనీతిజ్ఞత, చతురత, హిందువులలో మేల్కొల్పిన ఆ పూర్ణ దేశభక్తి అజరామరాలు. మహారాష్ట్ర ప్రాంతంలో, యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం, 1307 మార్చి 24 తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనము చేయబడగా, 350 ఏళ్ళ వరకు మరియొక ఒక హిందూ సామ్రాజ్యమే లేకుండెను. ఔరంగాబాద్ సమీపాన వేరూడ్ గ్రామానికి చెందిన మాలోజీ రావు అహ్మద్ నగర్ సుల్తాన్ నిజాం షాహీ కొలువులో ఉద్యోగియై, శక్తియుక్తులతో పూనా జాగీరును సంపాదించాడు. మొగలులతో యుద్ధం చేస్తూ 1605 లో మరణించాడు. అప్పటికి మాలోజి రావుకు 5ఏళ్ల శహాజి, 3 ఏళ్ల అరిఫ్ జీ కుమారులు ఉండిరి. మాలోజీ తమ్ముడగు విటోజీ వద్ద పెరగగా, నాటి నిజాం షాహీ కొలువులోని సర్దార్ లఖుజీ రావు కూతురు జిజియాబాయితో శహాజీ వివాహం జరిగింది. చిన్నతనంలోనే అత్త వారి ఇంటికి వచ్చిన జియాకు దేశ పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగింది. గోవధలు, దేవాలయాలు విగ్రహాల ధ్వంసాలు, ఆస్తుల దోపిడీలు, ఇళ్ల దహనాలు చూశాక ఆమెలో జుగుప్స రేగింది. బాల్యముననే రామాయణ, భారతాది గ్రంథాల పఠనం మూలంగా, విదేశీ పాలన నుండి విముక్తి కలిగి, రామరాజ్య స్థాపన కావాలనే కోరిక ప్రబలమైన నిలిచింది. జిజియాబాయి తండ్రి లఖుజీ రావు కు ముగ్గురు కుమారులు కాగా, వారి పలుకుబడులు నిజాం షాహికి కన్నెర్ర గావించగా, తన రాజధాని యగు దౌలతాబాద్ కు, ఆయన కుమారులను పథకం ప్రకారం పిలిపించి, నలుగురిని 1629 జూలై 25 ఆషాడ పౌర్ణమి నాడు హత్య గావించాడు. శహాజీ మొగలుల వద్ద పనిచేస్తున్న సమయాన, 1630 ఫిబ్రవరి 19వ తేదీన, "భావి హైందవసామ్రాజ్య నిర్మాత" అయిన శివాజీ జన్మించాడు. శహాజీ తన జాగీరు పాలనా నిర్వహణకై, పండితుడు, పాలనాదక్షుడు "దాదాజీ కొండదేవ్" అనే బ్రాహ్మణుని నియమించుకోగా, జిజియాబాయి, కుమారునితో సహా ఆయన పర్యవేక్షణలో ఉండిరి. దాదాజీ కొండదేవ్, శివాజీకి వయసుకు తగ్గ విద్యలు, చక్కని శిక్షణనిచ్చి, పదవ ఏట వివాహం కూడా చేశాడు. వివాహానికి రాలేని తండ్రిని కలవడానికి బెంగళూరు వెళ్ళిన శివాజీకి, తండ్రి బీజాపూర్ ను చూపించగా, తురుష్కుల వల్ల ఉజ్వలమైన విజయనగర సామ్రాజ్యం విధ్వంసం, ఫలితంగా కొల్లగొట్ట బడిన ధనముతో వారు ఆనందంతో తులతూగే సంఘటనలు, హృదయంలో ప్రతిష్ఠితాలైనాయి. శివాజీ స్వాతంత్ర్య భావాలను గ్రహించిన శహాజీ, తన కుమారుని పూనాకు పంపుతూ, శాం రావు రాంఘెకర్ అనే అనుభవజ్ఞుని పీష్వా గా నియమించాడు. దేశభక్తి ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీకి, తల్లి శిక్షణ లోనే రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యము నిర్మాణం చేయాలని కోరిక స్థిరపడింది. శివాజీ జాగీరు లో రాంఝా గ్రామపు పటేలు, ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేల్ ను బంధించ, వధించి, కాళ్లు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడయ్యాడు. కాశ్మీరం నుండి కావేరి వరకు మధ్యనున్న చాందా గోండు వనం వదిలి, మిగిలిన దేశమంతా తురుష్కుల ఆధీనంలో ఉండెను. దేవగిరి, విజయనగరం రాజ్యాలు స్థాపించాక, రెండుసార్లు శహాజీ చేసిన ప్రయత్నాలు విఫలం కాగా, శివాజీ మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం పాటుపడిన దేవాలయం, కొండ గుహ, కీకారణ్యం, ఇసుక తిన్నె లాంటి ప్రదేశాలలో చర్చోప చర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన "కాన" లోయలోని "తోరణ దుర్గాన్ని" జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. అందు లభించిన నిధితో, తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న "మురుంబ దేవ" గిరి పై, కొత్త కోటను నిర్మించి "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత "కువారి" కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కు పచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత "కొండనా కోట"ను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. "శివరళ", "సుభాను మంగళి" దుర్గాలను వశపరచు కున్నాడు. ఇంతలో 1648 జూలై 25న శహాజీ, వజీరు ముస్తఫా, బాజీ ఘోర్పడెలు సైన్యంతో శహాజీ బంధించాడు. బీజాపూర్ సుల్తాన్ ను శరణు వేయడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే ప్రశ్నలకు తల్లి జిజియాబాయి, తన మాంగల్యం కన్నా దేశభక్తిని ప్రోత్సహించి సమాధానం లభింప జేసింది. పురంధర కోటలో ఉన్న శివాజీ, కొద్ది సైన్యానికి ఫతేఖాను సైన్యానికి భీకర యుద్ధం జరగగా, శివాజీకే విజయం చేకూరి, చివరకు 1648 ఆగస్టు 8న ఫతేఖాను ఓడింప బడ్డాడు. పురంధర దుర్గంలో ఫతేఖాను, బెంగళూరులో ఫరాదఖాన్ ఓటమి పాలు కాగా, బీజాపూర్ లో శహాజీ కూడా 1649 మే 16న జేష్ఠ లేక పౌర్ణమి నాడు బంధ విముక్తుడైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహారాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా, శివాజీ వారిని బంధించి ఉచిత పదవులు కట్టబెట్టి, నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానది సమీప టావలి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేక పోగా, ఆయన భార్య దత్త పుత్రునిగా యశ్వంత రావు కు పదవిని ఇచ్చాడు. ఆయన శివాజీ అధికారానికి ఇష్టపడని కారణాన, 1656 లో యుద్ధంలో ఓడించి స్వరాజ్యంలో కలుపు కున్నాడు. దీనిలో అంతర్భాగంగా కొండ ప్రాంతమైన "రాయగిరి" కోట నే కొన్నాళ్ళకు శివాజీ రాజధానిగా "రాయగడ దుర్గం"గా ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్ షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదార్ ఐన, ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న రాజ్యంలో కలుపు కున్నాడు. బీజాపూర్ ప్రాంతంనుండి కోంద్వానా, కొంకణ, దండ రాజపురి, భీమండి, కళ్యాణి, మాహు తదితర కోటలను, పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని చేయించాడు. కటావ్, మయని, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాలిఘడ్,ఎగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కార తలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావ సింహ, జస్వంత్ సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్, సూరత్ నగరాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ జైత్రయాత్ర ఫలితంగా శాలివాహన శక 1596 ఆనంద నామ సంవత్సర జ్యేష్ట శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్పూర్వ మూడు ఘడియల సుముహూర్తాన 1674 జూన్ 6 న సింహాసనాన్ని అధిష్టించాడు. రాజ్యాభిషేక అనంతరం రాజ్యారోహణం జరిగింది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జంగంగుంట్ల గ్రామంలో చెట్లు నాటిన ఫీల్డ్ అసిస్టెంట్స్ మరియు ఉపాధి శ్రామికులు






తొలి అడుగు, ప్రకాశం జిల్లా, జూన్ 05 : ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ప్రకాశం జిల్లా, కంభం మండలం జంగంగుంట్ల గ్రామంలో కారుమూరి శ్రీనివాసరెడ్డి పొలం ప్రాంగణంలో ఫారం పండ్ దగ్గర జంగంగుంట్ల ఫీల్డ్ అసిస్టెంట్స్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్స్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, ప్రజలలో అవగాహన పెంచాలని, కూటమి ప్రభుత్వ పిలుపుతో ప్రతి ఒక్కరు కూడా తమ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలని, ప్లాస్టిక్ ను తరిమివేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో బాధపడే వారికీ, ఆపన్న హస్తం.. ముఖ్యమంత్రి సహాయనిధి.



తొలి అడుగు, ప్రకాశం జిల్లా, జూన్ 05 : ప్రకాశం జిల్లా,గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు గురువారం ఉదయం నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 55 మందికి 5 విడతగా మంజూరు అయిన, రూ. 56,78,882-00 ల ( అక్షరాల యాభై ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై రెండు రూపాయలు) ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చునన్నారు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,54,046,48 -00 లు (అక్షరాల రెండు కోట్ల యాభై నాలుగు లక్షల నాలుగు వేల ఆరువందల నలభై ఎనిమిది రూపాయలు) అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచి ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు..

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు..

అర్ధవీడు మండలం :

1. కత్తి కామేశ్వరి, కందుకూరు, రూ.25,000/-
2. రవ్వ భాగ్య లక్ష్మి, యాచవరం, రూ.30,786/-
3. గువ్వల వెంకట రమేష్, బొల్లుపల్లి, రూ.1,57,200/-
4. షేక్ పెద్ద మస్తాన్, గన్నేపల్లి, రూ.17,114/-
5. షేక్ రసూల్, మగుటూరు, రూ.33,678/-
6. దుమవాత్ హనిమే నాయక్, మగుటూరు, రూ.40,000/-

బెస్తవారిపేట మండలం:

7. షేక్ చిన్న ఖాసిం పీర, బెస్తవారిపేట, రూ.1,05,650/-
8. ఒబిలబోయిన చిన్న రాజయ్య, పిట్టికాయగుళ్ళ, రూ.2,07,029/-
9. దేగుపాటి కాశయ్య, శిగారపల్లి, రూ.48,795/-
10. కోడె నాగమణి, బెస్తవారిపేట, రూ.27,734/-
11. కామిరెడ్డి రాజకుమార్ రెడ్డి, వంగపాడు, రూ.1,36,204/-
12. బైనగారి శ్రీనివాసులు, బెస్తవారిపేట, రూ.89,684/-
13. నాగిరెడ్డి శివ రెడ్డి, పందిళ్లపల్లి, రూ.2,84,518/-
14. లాకా బాల కొండయ్య, వంగపాడు, రూ.60,000/-
15. కంచర్ల శంకర్ రావు, బెస్తవారిపేట, రూ.3,48,800/-
16. కొళ శ్రీనివాసులు, కోత్తపేట, రూ.57,500/-

కంభం మండలం:

17. నుసుల్లపల్లి ఈశ్వర్, లింగోజిపల్లి, రూ.20,000/-
18. నల్లం చంద్రమౌళి, రావిపాడు, రూ.54,799/-
19. సైరెడ్డి బాల సుబ్బారెడ్డి, కందులపురం, రూ.98,693/-
20. షేక్ ఖాసిం పీర, కంభం, రూ.1,86,644/-
21. షేక్ అస్మా, హజారత్ గూడెం, రూ.20,000/-
22. షేక్ అబ్దుల్ రసూల్, కందులపురం, రూ.81,799/-
23. గుర్రం సాయి సుమ, హజారత్ గూడెం, రూ.23,063/-
24. షేక్ నాయబ్ రసూల్, తురిమేళ్ళ, రూ.99,920/-

గిద్దలూరు మండలం %ఠ% టౌన్ :

25. సలీంద్ర నారాయణ, గిద్దలూరు టౌన్, రూ.20,524/-
26. బలుస వెంకట నారాయణ, గిద్దలూరు టౌన్, రూ.70,000/-
27. బరెడ్డి రమణ రెడ్డి, గిద్దలూరు టౌన్, రూ,73,300/-
28. %ణ%.జనార్ధన్ రావు, గిద్దలూరు టౌన్, రూ.1,00,457/-
29. నాదెళ్ళ వెంకట రమణ, గిద్దలూరు టౌన్, రూ.60,105/-
30. షేక్ హసీనా, గిద్దలూరు టౌన్, రూ. 1,15,745/-
31. పిక్కిలి ఓబులమ్మ, గిద్దలూరు టౌన్, రూ.1,12,000/-
32. కామసాని రామక్రిష్ణ రెడ్డి, గిద్దలూరు టౌన్, రూ.1,95,999/-
33. పందిళ్లపల్లి శివ పార్వతి, గిద్దలూరు టౌన్, రూ.30,786/-
34. సోమిరెడి పోలి రెడ్డి, క్రిష్ణంశెట్టిపల్లి, రూ.1,45,329/-
35. తంబుర నాగేంద్ర చారి, ముండ్లపాడు, రూ.25,263/-
36. కంచంరెడ్డి లక్ష్మిరెడ్డి, నరవ, రూ.76,961/-
37. భుపాని భూపాల్, క్రిష్ణంశెట్టిపల్లి, రూ.84,229/-
38. పసుపుల మూడవ ఓబయ్య, తిమ్మాపురం, రూ.2,12,139/-
39. పాలకొలను భూపాల్ రెడ్డి, నరవ, రూ.18,000/-
40. బుడత మధుసూధన్ రావు, సజీవరావుపేట, రూ.4,69,165/-
41. పాలకొలను వెంకట రెడ్డి, నరవ, రూ.38,280/-
42. కురుకుందు శశాంక్, ముండ్లపాడు, రూ.94,370/-
43. పెండుకూరి ఆది లక్ష్మి, బురుజుపల్లి, రూ.25,524/-
44. భునేబోయిన లక్ష్మి దేవి, నరవ బయనపల్లి, రూ.19,119/-
45. పెట్లవాత్ కౌసల్య బాయి, దిగువమెట్ట తాండ, రూ.37,000/-

రాచర్ల మండలం:

46. గొంటు అభిరామ్ రెడ్డి, సత్యవోలు, రూ.85,695/-
47. మిట్టటి బాల కోటారెడ్డి, ఒద్దులవాగుపల్లి, రూ.1,39,581/-
48. మొత్తుకూరి మోహన్, %జీూ%.చెరువు, రూ.83,644/-
49. చిక్కుడు చిన్న వెంకటేశ్వర్లు, పలుగుంటిపల్లి, రూ.99,000/-
50. గోపవరం రంగస్వామి రెడ్డి, రాచర్ల, రూ.50,650/-
51. పెట్ల జ్యోతిర్మై, కొత్తూరు, రూ.1,60,000/-

కొమరోలు మండలం:

52. మజ్జారి చంద్ర వంశి, కురాకుపల్లి, రూ.3,21,421/-
53. ఇసుకల సందీప్ రాజ్, కొమరోలు, రూ.2,15,502/-
54. జక్కం ప్రసాద్, రౌతుపల్లి, రూ.95,059/-
55. బత్తుల రాజేశ్వరమ్మ, తాటిచెర్ల, రూ.1,49,425/-

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం... మార్పుగా మారండి - ఎక్కువ మొక్కలు నాటండి

- మన భవిష్యత్తు వర్ధిల్లేలా ప్రకృతిని పెంచుకుందాం
- కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 05 : వృక్షో రక్షతి రక్షితః, ఇప్పుడు మనం వృక్షాలను పెంచి రక్షించుకుంటే భవిష్యత్తులో మన ముందు తరాలను వృక్షాలు రక్షిస్తాయని, మన భవిష్యత్తు వర్ధిల్లేలా ప్రకృతిని పెంచుకుందామని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం, మార్పుగా మారండి – ఎక్కువ మొక్కలు నాటండి, తక్కువ వ్యర్థాలు చేయండి మరియు మనకు జీవితాన్ని ఇచ్చే వృక్ష సంపదను రక్షించండని కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆమె తన వంతుగా మొక్కలు నాటి అందరూ మొక్కలు నాటి భావితరాలకు మేలు చేయాలని కోరారు.

## జూన్ లోనే మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 05 : రేషన్ కార్డ్ దారులకు జూన్ లోనే మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించిందని బిజెపి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం ఇవ్వాలని నిర్ణయించిందని, వచ్చే వర్షాకాలంలో వర్షాలు వరదలకు బియ్యం రవాణా సరఫరాలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉండడంతో జూన్, జూలై, ఆగస్టు ,నెలలకు సంబంధించిన బియ్యం కోటాను జూన్ మాసంలోనే పేదలకు జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు పంపిణి చేయాలని ఆదేశాలు ఇవ్వడం పట్ల బిజెపి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారతదేశంలో చిట్టచివరి గ్రామాన్ని సైతం అభివృద్ధి చేసేది పేద ప్రజల ఆకలి తీర్చేది నరేంద్ర మోడి కేంద్ర ప్రభుత్వమేనని పేద ప్రజలకు ఇబ్బంది కలగకూడదని రాబోవు వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఉచితంగా పంపిణీ చేస్తున్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కు మరియు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ ఇట్టి అవకాశాన్ని రేషన్ కార్డులు కలిగిన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు..



- రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు మహేష్..

## స్వయం ఉపాధితో వ్యాపారవేత్తగా ఎదుగొచ్చు

- బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్
- షాద్ నగర్ లో బ్రాండ్ కలెక్షన్ ఫుట్ వేర్ స్టాల్, శ్రీ వెంకటరమణ మోటార్స్ షాపులను ప్రారంభించిన మురళీకృష్ణ యాదవ్



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 05 : స్వయం ఉపాధితో వ్యాపారవేత్తగా ఎదగడంతో పాటు తోటి వారికి ఉపాధిని కల్పించేందుకు అవకాశాలు ఉంటాయని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని శరణబసప్ప కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాండ్ కలెక్షన్ ఫుట్ వేర్, శ్రీ వెంకటరమణ మోటార్స్ సర్వీసింగ్ షాప్ లను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో మనం నిర్వహించే వృత్తిలో నైపుణ్యం, క్రమశిక్షణ ఉంటే మనం ఎంచుకున్న రంగంలో ఖచ్చితంగా రాణించగలమని అభిప్రాయపడ్డారు. ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో వ్యాపారవేత్తలుగా ఎదుకోవచ్చని చెప్పారు. బ్రాండ్ కలెక్షన్ ఫుట్ వేర్, శ్రీ వెంకటరమణ మోటార్ వర్క్ షాప్ లను ప్రారంభించడం సంతోషకరంగా ఉందని, నాణ్యమైన సేవలను అందించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ కౌన్సిలర్ వెంకట్రాం రెడ్డి, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, రవి గౌడ్, యాదయ్య నాయకులు జిల్లేడు వెంకటేష్, అంచ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించడానికి సోషల్ వాయిస్ ఫౌండేషన్ గొప్ప కార్యక్రమాన్ని ప్రయాణించింది..

- తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య

తొలిఅడుగు, జనగామ, జూన్ 05 : జనగామ జిల్లా కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంగళంపల్లి రాజు అధ్యక్షతన సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మొక్క నాటారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సోషల్ వాయిస్ ఫౌండేషన్ మొదటి కార్యక్రమం మొక్క నాటి ప్రయాణించడం ఎంతో సంతోషదాయకం అని, మంగళంపల్లి సారధ్యంలో ఫౌండేషన్ గొప్పగా ఏదుతుందని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు భాగ్యలక్ష్మి, ఎన్ ఎం ఆర్ గార్డెన్స్ చైర్మన్ రాంరెడ్డి, కర్ణాకర్, వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నల్లా రాహుల్, జె ఏ సినాయకులు తుంగ కౌశిక్, శ్రీహరి, చిటుకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.






## లక్ష్మి శ్రీనివాస ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాప్ ప్రారంభోత్సవం





తొలిఅడుగు, జనగాం, జూన్ 05 : జనగామ జిల్లా కేంద్రంలో హోల్సేల్ గా ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు వేమునూరి రాజేంద్రప్రసాద్ హోల్సేల్ రేట్లతో ప్రజల అభిమానం పొందిన షాప్ ప్రారంభించారు. ఈ యొక్క షాప్ ఓపెనింగ్ కు జనగామ జిల్లా కార్పెంటర్ అసోసియేషన్ సభ్యులను అందరిని ఆహ్వానించగా జిల్లా అధ్యక్షులు దీగోజు నరసింహ చారి.జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబాచారి. ఆధ్వర్యంలో జనగామ జిల్లా కార్పెంటర్స్ అధిక సంఖ్యలో పాల్గొని వేమునూరు రాజేంద్రప్రసాద్ వ్యాపారం మంచి అభివృద్ధి పదంలో జరగాలని కోరారు. కార్పెంటర్ అందరూ తమ వంతు సహకారాలు ఉంటాయని తెలియజేశారు జనగామలో మార్వాడి షాపుల వారి కంటే రేట్లు తగ్గింపు ఇచ్చుకుంటూ నాణ్యమైన వస్తువులను అందజేస్తానని వేమునూరు రాజేంద్రప్రసాద్ తెలియజేశారు కావున జనగామ జిల్లాలోని నూతన గృహములు కట్టుకునే యజమానులకు తక్కువ ధరకే ఫర్నిచర్ ముడి సామాగ్రిని అందజేస్తానని ఇందుమూలంగా వారు తెలియజేశారు.

## పురుగులు మందు తగినా వ్యక్తి మరణం

తొలిఅడుగు, జూలూరుపాడు, జూన్ 05, : జూలూరుపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దయానందం కథనం ప్రకారంజూలూరుపాడు మండలం, రామచంద్రపురం గ్రామానికి చెందిన కల్తీ వెంకటేశ్వర్లు, తండ్రి పేరు రాములు, 40 సంవత్సరాలు అను అతను,గత కొంతకాలంగా మద్యానికి బానిసై ,ఎలాంటి పనులకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటూ, ఇంట్లో వాళ్ళని ఇబ్బంది పెడుతూ, మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వకపోతే చనిపోతా అంటూ బెదిరిస్తుండేవాడని, ఇదే క్రమంలో తేదీ 31.5. 25న రాత్రి 7 గంటలకు తన భార్యతో మద్యం డబ్బుల గురించి గొడవపడి, ఇంట్లో నుండి బయటికి వెళ్ళి పురుగుల మందు తాగి, ఇంటికి వచ్చి అదే విషయాన్ని కుటుంబ సభ్యులకి చెప్పగా, కుటుంబ సభ్యులు హుటా హుటిన చికిత్స కొరకు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించినారు.అటు తరువాత డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఎం.జీ.ఎం గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి చికిత్స చేయుంచుచుండగా, చికిత్స పొందుతూ తేదీ 4.6. 25 నాడు రాత్రి 9:30 గంటలకు చనిపోయినాడని మృతుడి భార్య కల్తీ మహాలక్ష్మి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేయనైనది.

# కేసులో సీజైన గంజాయి అమ్మకం..!

- గంజాయి కేసులో తాండూర్ ఎక్సైజ్ కానిస్టేబుల్
- తనిఖీల్లో పట్టుకున్న షాద్ నగర్ పోలీసులు
- 1.5 కిలోల గంజాయి పట్టివేత
- షాద్ నగర్ సిఐ విజయకుమార్ వెల్లడి

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 05 : షాద్ నగర్ లో పోలీసులు సాధారణ తనిఖీలు చేస్తున్న సమయంలో ఓ యువకుడిని అదుపులోకి తీసుకోగా అతని వద్ద కిలోన్నర గంజాయి లభించింది.. తీగ లాగితే డొంక కదిలినట్టు తాండూరు ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్ అయిన గంజాయిని బయటికి తీసి ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ దీనిని తన బంధువు ద్వారా విక్రయించేతువు తీసుకు వెళుతుండగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంచలన సంఘటన వివరాలను షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ గురువారం ఈ కేసుకు సంబంధించిన విషయాలు మీడియాకు వెల్లడించారు. ఈనెల 4వ తేదీన పట్టణంలోని ఫరూక్ నగర్ యాదవ కాలనీ ఈద్గా వద్ద స్థానిక ఎస్సై దేవరాజ్ వాహనాల తనకి చేస్తుండగా అంజద్ (32) అనే యువకుడు చేతిలో కవర్ తీసుకొని అనుమానాస్పదంగా వెళుతుండగా పోలీసులు అతని వద్ద సోదా చేశారు. చేతి కవర్ లో గంజాయి వాసనను పసిగట్టి ఎస్సై దేవరాజ్ తదితర సిబ్బంది అతని అదుపులోకి తీసుకున్నారనీ సిఐ విజయ్ కుమార్ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా తాండూర్ ఎక్సైజ్ కార్యాలయంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గులాం సుల్తాన్ అహ్మద్ (52) సీజ్ చేసి ఉంచిన గంజాయిని బయటకు తీసి తన వరుసకు కుమారుడైన అంజద్ కు అమ్మాలని అందజేశాడనీ పోలీసులు పేర్కొన్నారు. ఈ గంజాయిని అమ్మే క్రమంలో అంజాత్ షాద్ నగర్ పోలీసులకు చిక్కినట్లు తెలిపారు. కంచె చేను మేసిన చందంగా తప్పుచేసి ఇరుక్కున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ గులాం సుల్తాన్ అహ్మద్, అంజద్ ఇరువురులను పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. 75 వేల విలువగల ఈ గంజాయితోపాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని తన వరుసకు బాబాయి అయిన గులాం సుల్తాన్ అహ్మద్ తో కలిసి గంజాయి విక్రయాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ కేసును శంషాబాద్ డిసిపి రాజేష్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై దేవరాజును అభినందిస్తూ వారికి తగిన రివార్డు కోసం పై అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని సిఐ విజయకుమార్ తెలిపారు




# ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగండి..



తొలి అడుగు, : ప్రతి రోజు పొద్దున్నే నిద్ర లేవగానే మన శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి కొన్ని సహజమైన పదార్థాలు తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిలో ఒకటి కొత్తిమీర. మన వంటగదిలో ఎప్పుడూ ఉండే ఈ కొత్తిమీర ఆకులను నీటిలో మరిగించి తాగితే చాలా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి.కొత్తిమీర ఆకులలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫైబర్ వంటి చాలా ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మన శరీరానికి అవసరమైన శక్తిని ఇస్తాయి. ప్రతి రోజు ఉదయం కొత్తిమీర నీటిని తాగడం వల్ల మన శరీరంలోని క్లోమ గ్రంథులు సరిగ్గా పనిచేయడం మొదలవుతుంది.కొత్తిమీరను తక్కువ మంటపై నీటిలో మరిగించి.. ఆ నీటిని గోరువెచ్చగా ఉదయం ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని చెడు పదార్థాలను బయటకు పంపడంలో ఇది బాగా సహాయపడుతుంది. దీని వల్ల కిడ్నీలు బాగా పనిచేస్తాయి. విష పదార్థాలు తొందరగా బయటకు వెళ్లే అవకాశాలు పెరుగుతాయి.కొత్తిమీరకు సహజంగా మూత్రాన్ని ఎక్కువ చేసే గుణం ఉంటుంది. శరీరంలో నీరు నిలిచిపోవడం లేదా వాపులు ఉన్నవారికి కొత్తిమీర నీరు చాలా ఉపశమనాన్ని ఇస్తుంది. ముఖ్యంగా కిడ్నీలపై పడే ఒత్తిడిని తగ్గించే శక్తి ఈ ఆకులలో ఉంటుంది.కొంతమందికి కిడ్నీల్లో రాళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి సమస్యలను ముందుగానే రాకుండా చూసుకోవాలంటే కొత్తిమీర నీటిని తరచూ తాగడం మంచిదని నిపుణులు అంటున్నారు. దీనిలోని సహజ గుణాలు మూత్రనాళాలను శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి.ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర నీటిని తాగడం వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. మూత్రం ద్వారా అనవసరమైన మలినాలు బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా శరీరం శుభ్రంగా ఉండి, మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది. పొద్దున్నే నిద్ర లేవగానే కొత్తిమీరతో చేసిన ఈ గోరువెచ్చని నీటిని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది పూర్తిగా సహజమైన పద్ధతిలో పనిచేస్తుంది. అయితే ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తాగడం మొదలుపెట్టే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం చాలా ఉత్తమం.

# ఆరోగ్య చింతలన్నీ తీర్చే చింతాకు..



తొలి అడుగు,: వేసవిలో చింత కాయలు కోసి జేబులో నింపుకుని తినడం.. ఆనక పళ్లు పులిసి భోజనం చేయలేక ఇబ్బంది పడటం దాదాపు ప్రతి ఒక్కరికీ బాల్యంలో అనుభవమే. అయితే చింతకాయలేకాదు. చింతాకు మీరెప్పుడైనా తిన్నారా? ముఖ్యంగా చింతాకు పలు రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తుందట. మనలో చాలా మందికి చిన్న తనంలోని మధుర స్మృతుల్లో చింతకాయలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. వేసవిలో చింత కాయలు కోసి జేబులో నింపుకుని తినడం.. ఆనక పళ్లు పులిసి భోజనం చేయలేక ఇబ్బంది పడటం దాదాపు ప్రతి ఒక్కరికీ అనుభవమే. అయితే చింతకాయలేకాదు. చింతాకు మీరెప్పుడైనా తిన్నారా? ముఖ్యంగా చింతాకు పలు రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తుందట. ముఖ్యంగా మలేరియా, డయాబెటిస్, రక్తహీనత వంటి పలు ఆరోగ్య సమస్యలను నివారించే శక్తి వీటికి ఉంటుంది. ఇక వచ్చేది వర్షాకాలం కాబట్టి, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మందులకు బదులు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సురక్షితంగా ఉండొచ్చు. చింతాకు వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య చింతలన్నీ తీరుస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చింత ఆకుల రసం మలేరియాకు కారణమయ్యే ప్లాస్మోడియం ఫాల్సిపరం అనే సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి, ఈ ఆకుల రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మలేరియా రాకుండా నిరోధించవచ్చు.మధుమేహం ఉన్నవారు తమ ఆహారంలో చింతాకులను చేర్చుకోవడం ద్వారా శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు.ఇందులో ఉండే సహజ పదార్థాలు ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి.చింతాకులు శరీరానికి ఉత్తేజాన్నిచ్చే లక్షణాలను కలిగి ఉంటాయి. అవి రక్తహీనత, అలసట వల్ల కలిగే వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాకుండా ఈ ఆకుల నుంచి తయారుచేసిన కషాయం లేదా రసం తాగడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.చింతాకులలో విటమిన్ సి (ఆస్కార్బిక్ ఆమ్లం) పుష్కలంగా ఉంటుంది. ఇది స్కర్వీ అనే వ్యాధిని నివారిస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం వల్ల కలిగే మలినాలు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది.గాయాలు లేదా చర్మ ఇన్ఫెక్షన్లపై చింతపండు ఆకుల రసాన్ని పూయడం వల్ల అవి వేగంగా నయం అవుతాయి. ఇందులో ఉండే క్రిమినాశక లక్షణాలు చర్మంపై రక్షణ కవచంగా పనిచేస్తాయి.చింతపండు రసం తీసుకోవడం వల్ల పాలిచ్చే తల్లులలో పాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది పాల నాణ్యతను కూడా మెరుగుపరుస్తుంది. ఇది శిశువు ఆరోగ్యకరమైన పెరుగుదలకు కూడా సహాయపడుతుంది. చింతపండు ఆకులు పీరియడ్స్ సమయంలో నొప్పి, అసౌకర్యం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ ఆకులను ఆహారంలో తీసుకోవడం వల్ల గర్భాశయ నొప్పి కూడా తగ్గుతుంది.దీనితో పాటు చింతపండు ఆకులు మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ ఆకులు మూత్ర నాళాన్ని శుభ్రంగా ఉంచడంలో, మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడతాయి.చింతపండు ఆకులు శరీరంలో వాయువు, పిత్తం, కఫం సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి.

# ఈ టీ తాగితే పళ్లు పుచ్చిపోవు..!

తొలి అడుగు, : మన నోటి ఆరోగ్యం అనేది మన శరీర ఆరోగ్యం ఎంత బాగుందో చెప్పే అద్దం లాంటిది. నోరు శుభ్రంగా లేకపోతే పళ్ళ సమస్యలే కాకుండా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె జబ్బులు, షుగర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి ఆహారం కూడా తినాలి. కింద చెప్పిన పదార్థాలను రోజూ మీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు బలంగా ఉండటమే కాకుండా చిగుళ్ళను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పాలు, పెరుగు, జున్ను వంటి పాల పదార్థాలలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పళ్ళ పై ఉండే ఎనామెల్ అనే బలమైన పొరను గట్టిగా చేస్తాయి. దాంతో పళ్ళు బలంగా తయారవుతాయి. రోజూ ఒక కప్పు పాలు లేదా పెరుగు తీసుకోవడం ద్వారా పళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.యాపిల్, జామపండు, క్యారెట్ లాంటి పండ్లను నమలడం వల్ల నోటి లోపల ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించవచ్చు. ఇవి కేవలం పళ్ళకు మాత్రమే కాకుండా.. చిగుళ్ళకు కూడా మంచి చేస్తాయి. ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చిగుళ్ళ నుండి రక్తం కారడం, చిగుళ్ళలో మలినాలు చేరడం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూర, బచ్చలికూర, కాలే వంటి ఆకుకూరలలో విటమిన్-ూ, విటమిన్ జ, కాల్షియం, ఫోలేట్ వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చిగుళ్ళకు అవసరమైన పోషకాలను అందించి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఆకుకూరలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి, వాపులను తగ్గిస్తాయి. నోటి లోపల ఏర్పడే చిగుళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజు ఒకసారి గ్రీన్ టీ తాగడం వల్ల పళ్ళు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు.బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ మాత్రమే కాకుండా.. నువ్వులు, శనగలు వంటి విత్తనాలు కూడా కాల్షియం, ప్రొటీన్లతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ కణాలను బలంగా చేయడంతో పాటు, శక్తిని కూడా ఇస్తాయి. పళ్ళ మీద పేరుకుపోయే మలినాలను శుభ్రం చేయడానికి కూడా సహాయపడతాయి. సాల్మన్, మాకెరెల్ వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చిగుళ్ళలో ఏర్పడే వాపును తగ్గించే సహజ ఔషధం లాగా పనిచేస్తాయి. పళ్ళ నొప్పులు, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి.

## ఇంగ్లాండ్ క్లీన్‌స్వీప్
### ఏడు వికెట్ల తేడాతో గెలుపు




తొలి అడుగు,: వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు 3–0తో చేజిక్కించుకొని క్లీన్‌స్వీప్ చేసింది. మంగళవారం రాత్రి జరిగిన మూడో, చివరి వన్డేలో ఇంగ్లండ్ జట్టు ఏడు వికెట్ల తేడాతో వెస్టిండీస్‌పై ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా 40ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ నిర్దేశించిన 246పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ జట్టు కేవలం మూడు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. జేమీ స్మిత్(64బీ 28బంతుల్లో) తొలి అర్ధసెంచరీకి తోడు డకెట్(58) తొలి వికెట్‌కు 93పరుగులు జతచేశారు. ఆ తర్వాత రూట్(44) బ్యాటింగ్‌లో రాణించగా.. కెప్టెన్ బ్రూక్(26), బట్లర్(41) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. విండీస్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఇంగ్లండ్ 29.4ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 246పరుగులు చేసి గెలిచింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్‌ను ఇంగ్లండ్ బౌలర్లు నిలువరించారు. ఆదిల్ రషీద్(3/40)కి తోడు మహమూద్, కర్సే, పోట్స్ రెండేసి వికెట్లతో కట్టడి చేశారు. వెస్టిండీస్ బ్యాటర్లలో మోటీ(61), రూథర్ఫోర్డ్(70) అర్ధసెంచరీలతో రాణించగా.. జోసెఫ్(41) ఫర్వాలేదనిపించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జేమీ స్మిత్‌కు, సిరీస్ జో రూట్‌కు దక్కాయి. ఇరుజట్ల మధ్య మూడు టి20ల సిరీస్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది.

## సెప్టెంబర్ 5న థాయ్ లాండ్‌తో భారత్ ఢీ




తొలి అడుగు,ఆసియా కప్ మహిళల హాకీ టోర్నమెంట్ షెడ్యూల్ విడుదలైంది. చైనాలోని హాంగ్జౌ వేదికగా సెప్టెంబర్ 5 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. 10 రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. గ్రూప్–బిలో ఉన్న భారత మహిళల హాకీ జట్టు తన తొలి లీగ్ మ్యాచ్‌ను థారులాండ్‌తో తలపడనున్నట్లు హాకీ ఇండియా(హెచ్ఐ) బుధవారం వెల్లడించింది. గత ఎడిషన్‌లో కాంస్యం సాధించిన టీమిండియా ఈసారి స్వర్ణ పతకంపై గురి పెట్టింది. ఈ టోర్నీ విజేత 2026 మహిళల ఎఫ్ఐహెచ్ ప్రపంచకప్ నేరుగా అర్హత సాధించనుంది. ఈ టోర్నీలో ఆడే 8జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. పూల్–ఏలో చైనా, కొరియా, మలేషియా, చైనీస్ తైపీ ఉండగా.. పూల్–బిలో భారత్, జపాన్, సింగపూర్, థారులాండ్ జట్లు ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో భారత జట్టు థారులాండ్‌తో సెప్టెంబర్ 5న తలపడనుండగా.. 6న డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్, 8న సింగపూర్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టోర్నీకి భారతజట్టు కెప్టెన్‌గా సలీమా టెటే ఎంపికైన విషయం తెలిసిందే. 2017లో చివరిసారిగా భారత జట్టు ఆసియా కప్ విజేతగా నిలిచింది.

## ఆర్‌సిబి విజయంలో కోహ్లి ముద్ర




తొలి అడుగు,విరాట్ కోహ్లి సుదీర్ఘ కాలంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతనిధ్యం వహిస్తున్నాడు. ఈ క్రమంలో పలు సీజన్‌లలో ఆర్‌సిబికి సార థ్యం వహించాడు. పలుసార్లు జట్టును ఫైనల్‌కు కూడా తీసుకెళ్లాడు. అయితే ఐపిఎల్ ట్రోఫీ ని మాత్రం సాధించలేక పోయాడు. ప్రతి సీజన్‌లో భారీ ఆశలతో బరిలోకి దిగడం ఖాళీ చేతులతో తిరిగి రావ డం బెంగళూరుకు అలవాటుగా మారిపోయింది. ఈసారి కూడా ఆర్‌సిబి ట్రోఫీ సాధిస్తుందని ఎవరూ ఊహించలేదు. ఐపిఎల్‌లో బెంగళూరుకే అంకితమైన స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి వేరే ఆలోచనతో ఉన్నాడు. జట్టుకు ఈసారి ఎలాగైనా ట్రోఫీ సాధించి పెట్టాలని భావించాడు. పేరుకు రజత్ పటిదార్ కెప్టెన్‌గా ఉన్నా కోహ్లినే అన్ని తానై జట్టును ముందుకు నడిపించాడు. పటిదార్ ఎప్పటికప్పుడూ సలహాలు, సూచనలు ఇస్తూ అతనిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాడు. తాను కూడా బ్యాట్‌తో జట్టుకు అండగా నిలిచాడు. జట్టులోని ప్రతి ఆటగాడిలో ధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగాడు. బ్యాట్‌తో రాణిస్తూనే ఫీల్డ్‌లో సహచరులను ఉత్సాహపరుస్తూ కోహ్లి జట్టు ట్రోఫీ సా ధించడంలో కీలక పాత్ర పోషించాడు. అంతేగాక సుదీర్ఘ కాలంగా తనకు అందని ద్రాక్షగా ఉన్న ఐపిఎల్ ట్రోఫీ లోటును తీర్చుకున్నాడు.

# వార్మప్ మ్యాచ్‌లోనే అర్ధశతకం బాదేశాడుగా!

తొలి అడుగు, : ముంబై ఇండియన్స్ తరపున ఐపీఎల్ 2025లో మెరిసిన రికెల్టన్, డబ్ల్యుటిసి ఫైనల్‌కు ముందు జింబాబ్వేతో వార్మప్ మ్యాచ్‌లో అర్ధశతకంతో మెరిశాడు. లార్డ్స్ వేదికగా ప్రారంభమయ్యే ఫైనల్‌కి అతను కీలక ఓపెనర్‌గా దక్షిణాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ప్రోటీస్ జట్టు తమ విజయ అవకాశాలు మెరుగుపరచేందుకు లెజెండ్ స్టువర్ట్ బ్రాడ్‌ను కన్సల్టెంట్‌గా తీసుకుంది. రికెల్టన్ ఫామ్, బ్రాడ్ అనుభవం దక్షిణాఫ్రికా జట్టు ఆశల్ని మరింత పెంచుతున్నాయి. ఐపిఎల్ 2025లో మెరిసిన ముంబై ఇండియన్స్ ఆటగాడు ర్యాన్ రికెల్టన్, ఇప్పుడు ఐసిసి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ డబ్ల్యుటిసి ఫైనల్ 2025కి ముందు జింబాబ్వేతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అద్భుతంగా అర్ధశతకం సాధించి ప్రోటీస్ జట్టుకు అతను ఎంత కీలకమో మరోసారి రుజువు చేశాడు. ఐపీఎల్‌లో తొలి సీజన్‌నే ఆడుతూ ?1 కోటి విలువైన రిక్రూట్‌గా ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ ఆర్డర్‌ను నడిపించిన రికెల్టన్, మొత్తం 14 మ్యాచ్‌లలో 388 పరుగులు చేసి మూడు అర్ధశతకాలు సాధించాడు. అత్యధికంగా 62బి స్కోరు నమోదు చేసిన ఈ ఎడమచేతి ఆటగాడు, 30 సగటుతో 150 స్ట్రైక్ రేట్‌తో ఆటను చక్కగా మలచాడు. ఈ ఐపిఎల్ ఫామ్‌ను కొనసాగిస్తూ, లార్డ్స్‌లో జింబాబ్వేపై జరిగిన వార్మప్ మ్యాచ్‌లో కూడా అర్ధశతకంతో మెరిశాడు. ప్రారంభ ప్రారంభంలో క్యాన్ డ్రాప్ అయినా, ఆ ఆనందాన్ని సద్వినియోగం చేసుకున్న రికెల్టన్ 62 పరుగులతో తన నైపుణ్యంతో సమర్థించుకున్నాడు. 28 ఏళ్ల ఈ యువ ఆటగాడు ఇప్పుడు లార్డ్స్‌లో జరగబోయే డబ్ల్యుటిసి ఫైనల్‌కి దక్షిణాఫ్రికా కంపెనీ ఓపెనర్‌గా భారీ బాధ్యతను భుజాలపై వేసుకుంటున్నాడు. జూన్ 11 నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే ఈ పలు ఆశల పోరులో ప్రోటీస్ తమ తొలి టైటిల్ గెలవాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆస్ట్రేలియా గత సారి భారత్‌ను ఓడించి టైటిల్ గెలుచుకున్న నేపథ్యంలో, టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో బరిలోకి దిగుతోంది. దక్షిణాఫ్రికా తన తుది సన్నాహకాల్లో భాగంగా క్రికెట్ దిగ్గజం స్టువర్ట్ బ్రాడ్‌ను కన్సల్టెంట్‌గా నియమించింది. 2023లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన బ్రాడ్, జూన్ 9న లార్డ్స్ వేదికగా ప్రోటీస్ శిక్షణ శిబిరానికి హాజరయ్యే విధంగా ఏర్పాట్లు జరిగాయి. అతని విలువైన అనుభవం, ముఖ్యంగా టెస్ట్ ఫార్మాట్‌లో 600కి పైగా వికెట్లు తీసిన బ్యాక్‌గ్రౌండ్ దృష్ట్యా, కెప్టెన్ టెంబా బావుమా సారథ్యంలో ఆస్ట్రేలియాపై విజయాన్ని సాధించేందుకు కీలకంగా మారనుంది. ఈలా ఐపిఎల్‌లో మంచి ఫామ్‌తో రికెల్టన్, అలాగే బ్రాడ్ వంటి అనుభవజ్ఞుల మద్దతుతో డబ్ల్యుటిసి ఫైనల్‌లో దక్షిణాఫ్రికా జట్టు తన స్థాయిని చాటేందుకు సిద్ధమవుతోంది.

